# ఉచిత కంప్యూటర్ శిక్షణ




**మాట్లాడుతున్న ఆర్టీసీ డీఎం సుబ్రహ్మణ్యశివరామ్** **21 Sep 2013 Sakshi**

రేపల్లె రూరల్, న్యూస్‌లైన్ : ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని ఏపీఎస్ ఆర్టీసీ రేపల్లె డిపో మేనేజర్ సుబ్రహ్మణ్య శివరామ్ చెప్పారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయుడమ్మ నాలెడ్జ్ సెంటర్ సహకారంతో నెల రోజుల పాటు జరగనున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులను శుక్రవారం సాయంత్రం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో ఆయన ప్రారంభించారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమని చెప్పారు. చదువులను ముగించుకుని ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలు పొందేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం కావాల్సి ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఖాళీ సమయాల్లో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందాలని సూచించారు. ఎంసీఏ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. సభకు అధ్యక్షతన వహించిన ఎంసీఏ కార్యదర్శి కె.రత్నాకరబాబు మాట్లాడుతూ నెల రోజుల పాటు జరిగే శిక్షణ తరగతుల్లో మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు మహిళలు, విశ్రాంత ఉద్యోగులకు, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు 5 నుంచి 9వ తరగతి చదివే విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షుడు వేజెళ్ల ప్రకాశరావు, ప్రోగ్రాం ఇన్‌చార్జి జి.హనుమంతరావు, బాపారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.